

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 27 | అక్టోబర్ | 2023 | పేజీలు: 9

**ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో..**

# 90శాతం పూర్తి

- మునుగోడు ఫ్లోరైడ్ గోస తీర్చింది బిఆర్ఎస్ పార్టీనే
- బూట్లు మోసినోళ్లు ఈరోజు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారు
- భారత దేశంలో 24గంటలు కరెంటు ఇచ్చేది ఒక్క తెలంగాణలోనే
- మునుగోడులో కమ్యూనిస్టులు ఎమ్మెల్యేలుగా ఉన్న చైతన్య వంతమైనప్రాంతం
- మునుగోడులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



**మునుగోడుఅక్టోబర్26(మనం న్యూస్)**

గతంలో ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోతే పట్టించుకోనోడు.. నేడు నన్ను ఛాలెంజ్ చేస్తున్నా రంటూ సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. నల్లగొండ జిల్లా మునుగోడులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. 'గతంలో మునుగోడులో ఉప ఎన్నిక జరిగితే మీరు తీర్పునిచ్చారు. ఆ సందర్భంగా పార్టీ తరఫున, ప్రభుత్వం తరఫున ఏవైతే హామీలు ఇచ్చామో అవి నెరవేర్చడం జరిగింది. దాదాపు 95శాతం పనులు చేశాం. చండూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశాం. వందపడకల హాస్పిటల్ నిర్మాణమవుతుంది. మిగతా పనులన్నీ మీ కండ్ల ముందుట ఉన్నాయ్' అని తెలిపారు. 'ఎన్నికలు వచ్చినప్పుడు నేను మీమ్మల్ని కోరేది ఒక్కటే. గత ఎన్నికల్లోనూ కోరాను.. ఈ సారి కూడా కోరేది ఏంటంటే.. ఆగమాగమై ఓట్లు వేయొద్దు. ఎవరో **మిగతా 2లో...**

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలి
- కలెక్టర్ వెంకట్రావు




**హుజూర్‌నగర్,అక్టోబర్26,మనంన్యూస్:** ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సమన్వయంతో పనిచేసి అప్రమత్తంగా ఉండాలి, ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోని స్వర్ణ వేధిక పంక్షన్ హాల్‌లో ఎఫ్ఎస్‌టీ, సీఎస్‌టీ, సీఎస్, టీవీఎస్‌టీ, ఎంసీసీ టీంలు, పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డేలు మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ప్రతి విషయాన్ని క్షున్నంగా పరిశీలిస్తుందని జీపీఎస్ ద్వారా నోడల్ టీంలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. చెక్‌పోస్ట్ జిల్లా సరిహద్దులలో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలపై వచ్చే ఫిర్యాదులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పనిచేస్తున్న అధికారులందరూ అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 113కేసులలో 3కోట్ల 43లక్షల నగదు సీజ్ చేయడం జరిగిందని సీజ్ చేసిన నగదుకు సరైన ఆధారాలు చూపి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా 77కేసులలో రూ.1కోటి 74లక్షల రూపాయలను తిరిగి వారికి అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ఎక్సైజ్ **మిగతా 2లో...**

## కేసీఆర్ పథకాలను ఆపాలని కుట్రఃమంత్రి





**సూర్యాపేట అక్టోబర్ 26 మనం ప్రతినిధిః** సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆపేందుకు ప్రతి పక్షాలు కుట్రలు పన్నుతున్నాయని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రైతుబంధును ఆపాలని ఈసికి పిర్యాధు చేయడంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ...... కాంగ్రెస్ పార్టీ రద్దుల పార్టీఅని, ఆ పార్టీ చేస్తున్న చర్యలపై ప్రజలు ఉద్యమించాలని, గ్రామాలలోకి వచ్చే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తిరుగబడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో అమలు చేస్తున్న మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారని భయం పట్టుకుందని అన్నారు. కర్ణాటకలో ఏకంగా విద్యుత్ కోసం సబ్ స్టేషన్‌లలో మొసళ్లను వదిలే పరిస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కేసిఆర్ పథకాలులేవని, ఈ రాష్ట్రంలో పథకాలు ఆపివేస్తే ఎక్కడా పంచాయితీ ఉండదనే కుట్రలు చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపిలు ఒకటే అజెండాతో పని చేస్తున్నాయని, మ్యాచ్ **మిగతా 2లో...**

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**భువనగిరి, అక్టోబర్ 26 (మనం న్యూస్):** పోలింగ్ విధానంపై, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సెక్టార్ అధికారులకు సూచించారు. గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో **మిగతా 2లో...**

## తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

- అభివృద్ధి చేశా ఆశీర్వధించండి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు,అక్టోబర్26,మనంన్యూస్:** మేళ్ళచెర్వు మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల బూత్‌కమిటీ, ముఖ్యనాయకుల ఆత్మీయ సమ్మేళనం గురువారం కార్యక్రమం జరిగింది. ఈ సమావేవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అభివృద్ధిని చూసి ఆశీర్వధించి గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూపని చేయాలని, ప్రతి ఇంటికి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి వైపే హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి బారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. ఈనెల 31న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇంఛార్జ్ అన్నెం శౌరిరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బసవయ్య, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జేవీఆర్, డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో... మండల పరిధిలోని **మిగతా 2లో...**

## రైతుల,దళితుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

- రైతుబంధును ఆపాలని ఫిర్యాదు చేయడం సరికాదు
- విలేకరుల సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ అక్టోబర్ 26 (మనం ప్రతినిధి )** రైతులు, దళితులకు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ రైతుల, దళితుల వ్యతిరేక పార్టీ అని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి సాయంగా పది ధపలుగా రబీ,ఖరీఫ్ సీజన్ లకు రైతులకు రైతు బంధు పథకం అమలు చేస్తుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వలేని నాయకులు రేవంత్ రెడ్డి ,భట్టి విక్రమార్క ,ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మాణిక్యం ఠాక్రే లు ఢిల్లీ లో కేంద్ర ఎన్నికల సంఘంకి పిర్యాదు చేసారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం అంటే ఏంటో, రైతుల కష్టాలు ఏమిటో అస్సలు తెలియదు అన్నారు. ఇక దళితుల అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని దళిత బంధు పథకాన్ని కూడా నిలుపుదల చేయాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల, దళితుల వ్యతిరేక పార్టీ అని స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్ ,మిషన్ భగీరథ వాటర్ ని కూడా ఆపేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనే శ్రీ రామారక్ష అని చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చే బూటకపు హామీలను నమ్మి ఆ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

c m y k

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సెక్టార్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, మీ సెక్టారుకు మీరు రిటర్నింగ్ అధికారి వంటి వారని, రూట్ మ్యాపులపై అవగాహన ఉండాలని, మీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించుకోవాలని, అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని, ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సెక్టార్ అధికారికి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం, వివి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి తగిన సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని, ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వు ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై పూర్తి పట్టి ఉండాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్ కోసం ఫామ్ 17-సి పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వాలని, ఇవిఎం యంత్రాలపై అవగాహన, సీలింగ్ చేసే విధానంపై అవగాహన పొందాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)



అంజలీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చెందిన 9కుటుంబాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయ కులు, కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు మొగలి వీరయ్య, అంకాల సీతయ్య, ముసలి, ఎంకన్న, హుస్సేన్, పుల్లమ్మ, చంద్రరావు, మల్లయ్య, నర్సింహారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఉపసర్పంచ్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో.. 90శాతం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఏదో చెబితే క్యారీ ఫార్వర్డ్ అయిపోవద్దు. మనంగా ఆలోచించి స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి. మునుగోడు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతకుముందున్న కాంగ్రెస్ 50-60 సంవత్సరాలు పరిపాలించినా ఇక్కడ నడుములు వంగిపోయే దాకా.. చచ్చిపోయేదాక చూశారే తప్పా ఫ్లోరైడ్ నివారణ కోసం కృషి చేయలేదు. అటల్ బిహారి వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. ఇక్కడి ఉద్యమకారులు స్వామి అనే పిల్లవాడిని ప్రధాని టేబుల్‌పై పడుకొబెట్టినా.. దానికి నివారణ దొరకలేదు. కానీ బీఆర్ఎస్ పార్టీ వచ్చాకనే ఫ్లోరైడ్ నీళ్ల గోస ఏ విధంగా పోయిందో మీ అందరికీ తెలుసు. అనేక కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో చూస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ లేరు. పిడికెడు మందిమే ఉన్నాం. ప్రభాకర్‌రెడ్డి ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఉద్యమంలో ఉన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమంలో నా వెంట ఉన్నారు. మడమ తిప్పకుండా పోరాటం చేస్తున్నారు. ఆ నాడు ఎక్కడెక్కడున్నోళ్లు.. ఎవల బూట్లు మూసినోళ్లు.. ఇవాళ ఛాలెంజ్‌లు చేస్తున్నారు' అన్నారు. గవర్నమెంట్ వచ్చి పదేళ్లయిన ఈ సందర్భంలో.. ఎన్నికలు వస్తే 24 ఏళ్ల కిందట పత్తాలేని నాడు.. గొడగొడ ఏడ్చిన నాడు.. పంటలు ఎండిపోయిన నాడు.. ఫోర్లైడ్‌తో నడుములు వంగిపోయిన నాడు.. పట్టించుకోనోడు.. వాళ్లు ఎక్కడక్కడున్నారో మీకు తెలుసు. ఈ రోజు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారు. మీ అందరినీ నేను కోరేది ఒక్కటే. తెలంగాణ ఉద్యమంలో ఎవరు మనతో ఉన్నరు.. ఎవరు లేరో మీకు తెలుసు.. మీరు కళ్లారా చూశారు. అందువల్ల రాజకీయాల్లో ఎవరైతే పనికి మాలిన వాళ్లు ఉంటరో.. డబ్బు మదంతో పని చేసేవారుంటారో.. వాళ్లకు బుద్ధి చెప్పకపోతే ప్రజలు గెలువరు.. ప్రజలు ఓడిపోతరని మనవి చేస్తున్నా'నన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ... ఫ్లోరిన్‌తో బాధపడిన నల్లగొండ జిల్లా నుండి ఫ్లోరోసిస్ మహమ్మారిని పారద్రోలిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ గారిదే అన్నారు. ఉద్యమకారుడుగా ఊరు రా తిరిగిన కేసిఆర్ కు ఎక్కడ ఏ సమస్యలు ఉన్నయో తెలుసు అన్నారు. ఎవరి మనసులో ఏ బాధ ఉందో తానే స్వయంగా తెలుసుకుని తండ్రి లా అన్ని సమస్యలను పరిష్కారం చేసిన నాయకుడు కేసిఆర్ అన్నారు. పరిపాలనా అంటే ఏలా ఉండాలో దేశానికి చాటి చెప్పిన నాయకుడు కేసిఆర్ అన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉన్న నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి అన్నం పెడుతున్న అన్నపూర్ణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. మునుగోడు ఉప ఎలక్షన్ లో ఇచ్చిన ఆశీర్వాదాన్ని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మరోసారి అందజేసి మునుగోడు నియోజకవర్గం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంత్రి జగదీష్ రెడ్డి ఆహ్వానం పలికారు.ఖ

## ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలిః జిల్లా కలెక్టర్



**సూర్యాపేట, నవంబర్26(మనం న్యూస్)ః** ధాన్యం కొనుగోలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్‌రెడ్డితో కలిసి మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 285 కొనుగోలు కేంద్రాల ద్వారా 415559 ఎంటీఎస్ ధాన్యం కొనుగోలుకు కాను అన్ని ఏర్పాట్లు సిద్ధాంతం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు కాను అన్ని ఏర్పాట్లు సిద్ధాం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను మిల్లులకు ట్యాగింగ్ చేయడం జరిగిందని రేపటి నుండి కొనుగోలు మొదలవుతుందని కలెక్టర్ తెలిపారు. సీఎంఆర్ బాగా పెండింగ్లో ఉన్న 21మిల్లుల పర్యవేక్షణకు ఏడుగురు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్డీవో కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమనర్సయ్య, డీఎస్ఓ మోహన్‌బాబు, డీఎం సివిల్ సప్లై ఆర్డీ వెంకట్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రామారావునాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్తేరు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, ఇడి ఎస్సీ కార్పోరేషన్ శిరిష, డీఎం మార్కెటింగ్ శర్మ, మిల్లర్లు యాజమాన్యులు లారీ కాంట్రాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి అక్టోబర్ 26 మనం న్యూస్ః** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పిఎస్‌సిఎస్ కార్యదర్శి కృష్ణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17కు మించకుండా తీసుకొని వచ్చి ప్రభుత్వ అందించే మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాకు రూ. 2203, గ్రేడ్ బి క్వింటాకు రూ. 2183 ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్‌రెడ్డి, సిబ్బంది




రవీందర్, ఏకస్వామి, మల్లేష్, సోమన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**తిరుమలగిరి అక్టోబర్ 26 మనం న్యూస్ః** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ క్యాంపు కార్యాలయంలో గాదరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సోమన్న, శ్రీను, గణేష్, కొమురయ్య, రమేష్, పాల్గొన్నారు.

## కేసిఆర్ పథకాలను ఆపాలని కుట్రఃమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఫిక్సింగ్ రాజకీయా లను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. అభ్యర్థులను ఇచ్చిపుచ్చుకుం టున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీని ఎదగనీయకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజల కోసం పని చేసే పార్టీని ప్రజలు గుర్తించలన్నారు. బిజెపి పాలనలో పెనం నుండి పొయ్యిలో పడ్డచందంగా దేశ ప్రజల పరిస్థితి మారిం దని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్న బిజెపికి అసలు అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు.

**గడపగడపకు కేసిఆర్ భరోసా ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం పట్టణంలోని 2వ వార్డు కుడకుడలో గడపగడపకు కేసిఆర్ భరోసా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని, కేసిఆర్ ఎంతో ముందు చూపుతో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, చేసింది కొంతేనని నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని అందుకు తనను మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. 33వ వార్డులో మంత్రి సతిమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత ఇంటింటికి పార్టీ ప్రచారం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఆవిష్కరించి, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి సీనీయర్ నాయకుడు బిఆర్ఎస్‌లో చేరిక**

సూర్యాపేటకు చెందిన సినీయర్ బిజెపి నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నల్లగుంట్ల అయోధ్య ఆ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో ఆయన బిఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీలో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని, అభివృద్ధికి మద్ధతు తెలిపేందుకే పార్టీలో చేరానని, సూర్యాపేట మెట్రో నగరంగా రూపుదిద్దుకోవడం వెనుక మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

శాఖ ద్వారా ఐడీ లిక్కర్ 205కేసులు నమోదు చేయబడి 95మందిని అరెస్టు చేసి 30,999 లీటర్ల మధ్యం వాటి విలువ రూ. 1,80,99,252లు, 20వాహానాలు సీజ్ చేసినట్లు తెలిపారు. మండలాల వారిగా అధికారులను మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిర్వహణ ఏఎంఎఫ్, బీఎంఎఫ్, మోడల్ పోలీసు స్టేషన్స్, స్వీప్ యాక్టివిటీస్,పీడబ్ల్యూడీ ఓటర్స్, 80సంవత్సరాలు నిండిన వోయో వృద్దులందరికి పోస్టల్ బ్యాలెట్ పంపిణీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీసీ నోడల్ అధికారి సతీష్‌కుమార్, జిల్లా ఎక్సైజ్ సూపరెండెంట్ అనిత, హుజూర్‌నగర్ ఎన్నికల అధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఏఆర్‌వోలు, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బూతు కమిటీ నాయకులు పార్టీ గెలుపులో కీలకం



**ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 26 మనం న్యూస్:** బూతు కమిటీ నాయకుల పనితీరు పార్టీ గెలుపులో కీలకమని బిఎస్పీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలో ఎస్ఎస్ ఫంక్షన్‌హాలు నందు అన్ని గ్రామాల బూతు కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... ప్రతి కార్యకర్తల సైనికుల్లా పని చేయాలని, తాను గెలిస్తే బహుజన బిడ్డల దశదిశ మారిపోతుందని, కార్యకర్త నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తొంబై శాతం ఓట్లు కలిగిన మనం, పదిశాతం ఉన్న అగ్ర కులాల అధిపత్యం కింద పని చేయడమేంటాని ప్రశ్నించారు. ఈ విధానం పారద్రోలడానికే బహుజన బిడ్డగా మీ ముందుకు వచ్చానని, ప్రతి ఒక్కరు చిత్త శుద్ధతో ఓటు వేసి బహుజన వాధాన్ని గెలిపించుకోడానికి సమయం ఆసన్నమైందని, పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లింగా నాయక్, చాంద్ పాషా, సైదులు, దాసరి నరేష్, మధు, నిరంజన్, మహదేవ్, ఆశోక్, తదితరులు పాల్గోన్నారు.

**చివ్వెంల:** మండల పరిధిలోని రాజ్ తండా, లక్ష్మీతండాలలోని కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన ముసుగు తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెసుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలే వేసి నివాళులు అర్పించారు.

## హామీలను నిలబెట్టుకునే పార్టీ బిఆర్ఎస్



**పెన్‌పహాడ్ అక్టోబర్ 26 మనం న్యూస్:** మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ బిఆర్ఎస్ అని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు వట్టెద్దు నర్సింహరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గల సీతారామాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించి గడపగడపకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ..... మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడ ని అన్నారు. మరోకసారి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి రూ. 15 లక్షల బీమా సన్న బియం, ప్రతి మహిళకు రూ. 3 వేల పెన్షన్, రూ. 400 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా రూ.16 వేలవరకు రైతుబంధు పెంపు, అగ్ర వర్ణ పేదలకు గురుకులాలు ఏర్పాటు చేస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి అనిత, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిటిసి రేవతి, నాగార్జున, మస్తాన్, ధర్మారెడ్డి, నారాయణరెడ్డి, విజయ్, షఫి, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్ననాయకులు

**తిరుమలగిరి, అక్టోబర్26(మనం న్యూస్):** ఈనెల 29,30 తేదిలలో హైదరాబాద్‌లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న యువత యొక్క శక్తి సామర్ధ్యాలను పాలకులు సద్వినియోగం చేసుకుంటే భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటినా నేటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారతదేశం ఇంకెప్పుడు చోటు సంపాదించుకుంటుందని ఆయన ప్రశ్నించారు. పాలకుల యొక్క అస్తవ్యస్త విధానాల వల్ల యువశక్తిని నిర్వీర్యమైపోయి ఒదని సౌకర్యాలు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోతున్నారని యువతకు నైపుణ్యం ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాన్ని వాడుకుంటే శాస్త్ర సాంకేతిక రంగాలో భారతదేశపు మిన్నగా నిలుస్తుందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతుంటే మాదకద్రవ్యాల నిషేదం చేయలేకపోతున్నారని యదేచ్ఛగా బార్లు, బెల్ట్ షాపులు గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా యువతకు అందుబాటులో ఉన్నాయని దేశవ్యాప్తంగా మద్యం నిషేదం అమలు చేయాలని కానీ తెలంగాణ లాంటి కొన్ని రాష్ట్రాలలో కేవలం మద్యం మీద వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయని అత్యంత బాదాకరమని అన్నారు. గోడ పత్రికలు విడుదల చేసిన వారిలో మండల అధ్యక్షుడు పయాజ్, తిపిరాల శ్రీకాంత్, ముత్యాల యాకస్వామి, మల్లయ్య, సత్తయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**గరిడేపల్లి,అక్టోబర్26,మనంన్యూస్:** మండల కేంద్రంలోని ఎండిపోయిన వరిపొలాలను గురువారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్కే. యాకూబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు బోర్లు బావుల, చెరువులు క్రింద వరినాటు వేసుకుని ఎకరానికి రూ. 50వేలు పెట్టుబడి పెట్టి, నీరు అందకపోవడం వలన వరిపొలాలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా రైతులకు ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్కే. హుస్సేన్, కృష్ణారెడ్డి, నర్సయ్య, సీతరాములు, శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్, అక్టోబర్26,మనంన్యూస్:** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రిలో మహిళ పేషెంట్‌కు ఏబి పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా గురువారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ కాశీవిశ్వనాథ్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు పంపి ఏబి- పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు కాశీవిశ్వనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## బిజేపి పార్టీ ప్రతిష్టను దెబ్బతీయటానికే బిజేపిలో చేరారు



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 26, మనం న్యూస్ :** బిజేపి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజేపిలో చేరి తిరిగి కాంగ్రేస్ పార్టీలోకి చేరారరని బిజేపి పార్టీ జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాఘవేంధ్ర ఫంక్షన్ హాల్ నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బిజేపి పార్టీ అభివృద్ధిని అడ్డుకునే ప్రయాత్నంలోనే భాగంగానే బిజేపి పార్టీపై అభిమానం వున్నట్లు నటించి పార్టీలో చేరి మరోపార్టీలో చేరడంతో బిజేపి తీవ్ర నష్టం జరుగుతుందని ఉద్దేశంతోనే బిజేపిలో చేరి మరో పార్టీలోకి చేరారని ఇద్దంత ఒక నాటకం ఆడినట్లు కనబడుతుందని అయన అన్నారు.ఇలాంటి నాయకులు బిజేపి పార్టీకి అవసరం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని వ్యతిరేఖించారు. రాజగోపాల్‌రెడ్డి ఎక్కడి నుండి పోటి చేసిన బిజేపి కార్యకర్తలు ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేస్తామని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్మూరి గిరి, వంగరి రఘు, బచ్చనగోని దేవేంధర్, మాజి సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ్మ, సంగిశేట్టి లక్ష్మినారాయణ, వెంకటాచారి, నందగిరి జగత్‌కుమార్, జక్కర్తి బిక్షం, గుండు రాజు, వెల్జాల శ్రీను, రాజు, సుర్వి రాజు, గొల్లూరి యాదగిరి, గూడురి మంజునాథరెడ్డి, అచ్చిని ప్రవీణ్ కుమార్, దేవిరెడ్డి జంగారెడ్డి, సుర్గి సురేష్, మారగోని సాయి, నరేష్, సైదులు, పాలకూర్ల సాయి, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



**హుజూర్‌నగర్,అక్టోబర్26,మనంన్యూస్:** పట్టణంలోని 3వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన దినసరి కూలీ ఉప్పతల శ్రీహరి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబానికి ఆర్థికసహయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, నాయకులు కడియాల రామకృష్ణ, తేజవత్ సైదులునాయక్, నాగునాయక్, రామిశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



**పాలకీడు,అక్టోబర్26,మనంన్యూస్:** మండల పరిధిలోని జాన్‌పహడ్ గ్రామపంచాయితీ కల్మెట్‌తండాలో గురువారం గిరిజన శక్తి ఆధ్వర్యంలో మిర్యాలగూడె ఆపోల్ రిచ్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరాన్ని ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ రూపావత్ గోరిలు ప్రారంభించారు. ఈ శిభిరంలో 200లమందికి ఉచితంగా బీపీ, షూగర్ పరీక్షలు, ఊపిరి తిత్తులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కేలవత్ మధునాయక్, ఎంపీటీసీ బానవత్ విజయవెంకట్‌నాయక్,డా. రాగ మాలికదేవి, డా.ఝాన్సీ, డా. లక్ష్మీబాయ్, మార్కెటింగ్ టీం బాబునాయక్, పాండు, రవీంద్ర, హరీష్‌రెడ్డి, నిర్వహకులు మోతీలాల్, వెంకటేశ్వర్లు, దీప్లా, నాగరాజు, చంటి, అవినాస్, జాను తదితరులు పాల్గొన్నారు.

## కన్నెబోయిన శ్రావణ్‌ను సన్మానించిన యూత్ సభ్యులు



ఫోటో్ రైటప్26ఎస్సార్‌పేటీ15: సన్మానిస్తున్న యువకులు

**నాగారం, అక్టోబర్26(మనం న్యూస్):** నాగారం మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన కన్నెబోయిన అంజయ్య-రేణుకల రెండవ కుమారుడు శ్రావణ్ సీఐఎస్ఎఫ్ ప్రకటించిన ఫలితాలలో సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్) జాబును సాధించిన సందర్భంగా నాగారంబంగ్లా గ్రామానికి చెందిన రాక్‌స్టార్ యూత్ సభ్యులు కన్నెబోయిన శ్రవణ్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో శ్రావణ్, హరీష్, నాగరాజు, లింగరాజు, మహేష్, లక్ష్మణ్, శశి, సాయి, సతీష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలి



**తిరుమలగిరి, అక్టోబర్26(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి తమకు ఓటేయక పోతే మీకు ఏరకమైన పథకాలు రానివ్వమని బెదిరిస్తున్నారని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గం ఇంఛార్జి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య ఆరోపించారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని భాజాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు అరాచాకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల నియమ నిబందనలు పాటించటం లేదని పబ్లిక్ ప్లేస్లలో ప్రచారానికి పోస్టుర్లు అంటించి గోడల మీద రాతలు రాసి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఈవిషయమై స్థానిక అధికారులు చూసి చూడకుండా ఉంటున్నారని ఆరోపించారు. అంతేగాకక స్థానిక అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు వారు ప్రచారానికి వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈవిషయంపై సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి కూడా పట్టించుకోవటం లేదన్నారు. ఇతర పార్టీలలో నాసాధారణ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరకపోతే దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని తిరుమలగిరిలోని మామిడిడాల, తాటిపాముల, నందపురం గ్రామాల్లో ఈవిధమైన అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్26(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 2వ వార్డు సభ్యురాలు వల్లెపు రామక్క, వల్లపు వెంకన్న, శ్రీను, సైదులు, నెల్లుట్ల సైదులు, మంజుల, సతీష్, సందీప్, కృష్ణ మరికొంత మంది గురువారం సూర్యాపేట జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ దరూరి యోగానందచార్యుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుంటిగొర్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బన్వరి ఉపేందర్, సీనియర్ నాయకులు బాషోపలు శ్రీనివాస్, మందడి పూర్ణచంద్రారెడ్డి, బౌరోజు ఉపేందర్, నెల్లుట్ల సురేష్, వల్లపు సాయిలు, కన్నెబోయిన ఉపేందర్, బాషోపలు ఉపేందర్, కుంటిగొర్ల నవీన్, ఆదేపు కృష్ణ, మర్యాద ఉమేష్, గొల్ల వెంకన్న, మోర్తల నవీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదాం

**కోదాడ,అక్టోబర్ 26మనం న్యూస్:** రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు పథకంపై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రైతుబంధుపై కాంగ్రెస్ అక్కసు.. పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ. కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్... రైతన్నలు కాంగ్రెస్ కుట్రలను గమనించాలి. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కోదాడ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావు అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కోదాడ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావు, బిఆర్ఎస్ మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డి అనంతరం మాట్లాడారు. అంత పెద్ద కరోనా విపత్తులోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఉన్నతంగా ఆలోచించి రైతుబంధు ఆగనివ్వలేదు. కరోనా దెబ్బకు ప్రపంచం



విలవిల్లాడుతున్నా తెలంగాణలో ఏడు వేల పైచిలుకు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశాం.కాంగ్రెస్ పార్టీ కేవలం ఎన్నికల కోసం ఆన్ గోయింగ్ పథకాన్ని ఆపాలంటూ ఏఐసీసీ ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ రాసి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టుకుంది. అధికారం మీద తప్ప కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద గానీ,వ్యవసాయం మీద గానీ ప్రేమ లేదు.నాడు కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం లాఠీ దెబ్బలు తిన్నాం.కరువుతో అల్లాడి అంబలి కేంద్రాల కోసం ఎదురుచూశాం. పచ్చగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో ఆకలిచావులు, ఆత్మహత్యలు,కరంటు కోతలు, వలసలకు నిలయమైంది. అధికారం కోసం కర్ణాటకలో అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు నెలలు కాకముందే చేతులు ఎత్తేసింది.ఇప్పుడు రైతుబంధు వద్దని లేఖ రాయడం కాంగ్రెస్ అనైతికతకు నిదర్శనం. రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదాం. రైతు ప్రయోజనాలను కాపాడుకుందాం.రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్,సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, సీతారాములు,గ్రామ సర్పంచ్ ఉపేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ,మండల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



పాఠశాలలో ఆల్పహారంను అందిస్తున్న ఉపాధ్యాయులు

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్26(మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. గురువారం పాఠశాలలో సీఎం ఆల్పాహారం పథకంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్పాహారంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయికుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**అనంతగిరి అక్టోబర్ 26 (మనం న్యూస్)** మండలంలోని చనుపల్లి గ్రామం నుండి టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది చేరిన వారిలో ఒట్టే వీరస్వామి, సోమిరెడ్డి వెంకటరెడ్డి, సోమిరెడ్డి నర్సిరెడ్డి, తోటమళ్ళ భద్రయ్య, అమ్మనబోయిన నాగయ్య, కట్టబోయిన సైదులు, మద్ది రవీందర్ రెడ్డి, రామిని ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి గురవయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలెంలో వీరేశం 'ప్రజా ఆశీర్వాద' కార్యక్రమం



### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో భారి చేరికలు

**నకిరేకల్, అక్టోబర్ 26,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, "ప్రజా ఆశీర్వాద" కార్యక్రమాన్ని నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. అనంతరం నోముల, ఓగోడు, నడిగూడెం గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మన పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరాను. మొదటి సారి మీ గ్రామాంలోకి వచ్చిన నాకూ ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మనం తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు, నిధులు, నియామకాలు కోసమే కానీ, నేడు అవి ఏమీ లేకుండా కేవలం ముఖ్యమంత్రి కుటుంబమే మాత్రమే అభివృద్ధి చెందింది అని విమర్శించారు. పరీక్షలు రద్దు, పరీక్షలు వాయిదా వేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల్లో దళితులకు 3 ఎకరాల భూమి,ప్రతి గ్రామంలో డబల్ బెడ్ ఇండ్లు ఇవ్వలేని ఘనత ఈ ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో మార్పు రావాల్సిన అవసరం చాలా ఉంది అని, అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 06 గ్యారంటీ స్కీమ్‌లను ప్రతి ఒక్కరికి తెలియజేసి,నవంబర్ 30 నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో..మాజీ సర్పంచ్ లు నర్సింహ,బాదిని వెంకట రమణ, శ్రీనివాస్ రెడ్డి,శంకర్,వెంకన్న, వినోద్, యాదగిరి, వెంకటయ్య, వెంకటరమణ, కృష్ణవేణి, శ్యామ్, రామస్వామి, వెంకన్న, లింగయ్య, మట్టయ్య, కోటయ్య, నాగయ్య, నర్సింహ, వెంకన్న, కిష్టయ్య, వెంకన్న, రామచంద్ర, వెంకటేశం, సోములు, రాజేందర్, రాములు, యాదగిరి, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మేరీ మాటి మేర దేశ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఢిల్లీ కివెళ్ళిన నెహ్రూ యువ కేంద్ర వాలెంటర్ కలకొండ హరీష్

**అడవిదేవులపల్లి , అక్టోబర్ 26,(మనం న్యూస్)** మేరీ మాటి మేర దేశ్ మెగా ప్రోగ్రాం కోసం అన్ని గ్రామ పంచాయతీల్లో జీపీ పరిధిలో డోర్ టు డోర్ మట్టి కలశం తో ప్రోగ్రాం చేసినారు.దీనిలో భాగముగా గ్రామా స్థాయినుఉడి మట్టి కలశం మండల్ స్థాయి కి చేర్చడం జరిగింది.మరియు తదుపరి రాష్ట్ర స్థాయి నుఉడి జాతీయ స్థాయి ఢిల్లీ లో జరిగే ప్రోగ్రాం కు మట్టి కలశ%శీ%. ను.. తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా..గురువారం మండల కేంద్రం లో ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో మట్టి కలశం కుండను ఎంపిడిఓ. షరీఫ్, గ్రామపంచాయితీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి చేతుల మీదుగా తీసుకొని ఢిల్లీ కి తీసుకువెళ్లడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర



వాలెంటర్ కలకొండ హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిమనిక్యం గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జీలకరకుంట గ్రామపంచాయితీ కార్యదర్శి సురేష్,బాలెంపల్లీ గ్రామపంచా యితీ కార్యదర్శి కృష్ణ రెడ్డి ,ఉమ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి రాకతో కాంగ్రెసులో చలమల కృష్ణారెడ్డికి కల్లోలం

- ఊహించని విధంగా కాంగ్రెసులో అడుగుపెట్టిన రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్‌రెడ్డి రాకతో బుగులు పట్టిన చలమల కృష్ణారెడ్డి



**నాంపల్లి మనం న్యూస్ :** నాంపల్లి మండలం మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో అడుగుపెడుతున్నాడని స్పష్టంగా తెలియజేశారు. దీనికి సంబంధించి కాంగ్రెస్ టికెట్ నాకే వస్తుందని అనుకున్న చలమల కృష్ణారెడ్డిలో గందరగోళం మొదలైంది చలమల కృష్ణారెడ్డి రథయాత్రకు అన్ని సిద్ధం చేసుకున్నాక ఈ విషయం తెలియడంతో అతని నిరాశ చెందడం జరిగింది. ఈ విషయంపై ఆరా తీస్తే రాజగోపాల్ రెడ్డి ఎక్కడికెళ్లి పోటీ చేసిన గెలుస్తాడు ఈ సారికి మునుగోడుని నాకు వదిలేయండి అని చెప్పడం జరిగింది.

## మాజీ పీసీసీ ఉత్తమ్ దిష్టిబొమ్మ దగ్ధం



**అనంతగిరి అక్టోబర్26 (మనం న్యూస్)** తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత 9 సంవత్సరాల నుండి రైతులకు ఇస్తున్న రైతు బంధు పథకాన్ని బందు చేయాలని ఎన్నికల కమీషన్ కు చేసిన విన్నపానికి నిరసనగా గురువారం అనంతగిరి మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం ముందు మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సంధర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ ఉత్తమ్ అనైతిక వాఖ్యలను తీవ్రంగా ఖండించారు రైతుల పై వివక్షత చూపిన వారికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరావు మండల బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు సమన్వయ కమిటీ సభ్యులు చిలకమూడి విశ్వేశ్వరరావు హనుమంతు వెంకటేశ్వర్లు బాణోతు శరణ్ నాయక్ లక్ష్మాల వెంకటప్పయ్య వివిధ గ్రామాల సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్



**చింతపల్లి అక్టోబర్ 26 (మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మాల్ సర్పంచ్ పడకండి కవిత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన దుర్గాదేవికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కవిత శేఖర్ గౌడ్ లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో దైవ కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

## గూడూరు సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**బీబీనగర్: అక్టోబర్26, (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గూడూరు నారాయణ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ముందుకు వచ్చిన బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులకు ఈ రోజు భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. పార్టీలో చేరినవారు బిఆర్ఎస్ జాగృతి రాష్ట్ర నాయకులు కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గూడూరు జైపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, విద్యా సంస్థల అధిపతి రాజశేఖర్ రెడ్డి, ముత్యంరెడ్డి, తుపాకీ రాజు, భాషబోయిన భాస్కర్, విజయ్, ప్రవీణ్, తుపాకీ జహంగీర్, మహేష్, భాషబోయిన ప్రకాష్, ప్రసన్న, కృష్ణా రెడ్డి, బోయపల్లి రామకృష్ణారెడ్డి ,గూడూరు కృష్ణారెడ్డి తదతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి గారు గూడూరు శక్తి కేంద్రం ఇంఛార్జి బోయపల్లి గోపాల్ రెడ్డి గారు బూత్ అధ్యక్షులు ముష్కే సత్యనారాయణ రెడ్డి గారు బండ్రాల అశోక్ గారు గూడూరు బాల్ రెడ్డి,తిరుమణి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు- BJYM మండల అధ్యక్షులునాంపల్లి సతీష్




**నాంపల్లి మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి మునుగోడు పర్యటనలో భాగంగా ఎక్కడ అడ్డుకుంటారో అని భయంతో భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ని తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు BRSకి బిజెపి భయం పట్టుకుందని అన్నారు. ఆయన ఎందుకు ప్రగతి నివేదిక సభను ఏర్పాటు చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చర్లగూడెం,లక్షణాపురం రైతులను అడ్డా కూలీలుగా మర్చినందుకా,ఉద్యాగాలు ఇవ్వక పేపర్ లీకులతో యువకులని శవాలుగా మారుస్తున్నందుకా,ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారు రానున్న రోజులలో మీకు తగిన బుద్ధి చెపుతామన్నారు.అరెస్ట్ లు కేసులు మాకు కొత్త ఎం కాదు వాటికి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదు అన్నారు.అరెస్ట్ అయినా వారిలో లక్ష్మణపురం భూనిర్వాసితులు గడ్డి యాదయ్య,వట్టికోటి నరేష్, గడ్డి నరేష్ వున్నారు

## ప్రజా ఆశీర్వద సభకు బయలుదేరిన గ్రామ ప్రజలు



**మునుగోడు అక్టోబర్ 26(మనం న్యూస్)** మునుగోడు మండలలోని రావిగుడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ కు బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, వార్డ్ మెంబర్లు ఉడుత శ్రీశైలం, రెడ్డిమల్ల రామ్ శంకర్, సంపంగి నరసింహ, గ్రామశాఖ అద్యక్షులు వరికుప్పల హనుమంతు, కొమ్ము మల్లేష్, యంపల్ల శంకర్, ఉడుత శంకర్, గ్రామ ప్రజలు,పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాంపల్లి జెడ్పీటీసీ ఏవిరెడ్డి




**నాంపల్లి అక్టోబర్ 26 మనం న్యూస్.** నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన బైరపాక కళ్యాణ్-నాగమణిల ముద్దుల కుమారుడు డోలారోహన కార్యక్రమానికి బుధవారం నాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి హాజరై చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వది ంచినారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల సీని యర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, యాదగిరి రెడ్డి,భాస్కర్ రెడ్డి వున్నారు

## భారతీయ జనతా పార్టీ జన గర్జన సభను విజయవంతం చేయండి



**కోదాడ,అక్టోబర్ 26మనం న్యూస్:** కోదాడ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ నాయకురాలు నూనే సులోచన గృహం వద్ద భారతీయ జనతా పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కనగాల నారాయణ మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున సూర్యపేట పట్టణంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలని అన్నారు.సభకు ముఖ్య అతిథులుగా అమిత్ షా వస్తున్నారని తెలియజేశారు. కోదాడ నియోజకవర్గం నుండి లక్షమంది కార్యకర్తలను తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లాలో మూడు నియోజకవర్గాలను బిజెపి పార్టీ గెలుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రమునకు చేసింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప,కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భారతీయ జనతా పార్టీ గెలుపుని ఆశిస్తున్నారని అన్నారు.కెసిఆర్ కుటుంబ పాలన అంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓర్సు వేళంగి రాజు, నూనె సులోచన,వంగవీటి శ్రీనివాసరావు, నూకల పద్మావతి,పిచ్చయ్య,చిలుకూరి శ్రీనివాసరావు,మునగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కౌన్సిలర్ మంగత నాయక్



**నాగార్జునసాగర్ అక్టోబర్ 26 మనం న్యూస్...**నాగార్జునసాగర్ హిల్ కాలనీ వాస్తవ్యులు గంగారపు శ్రీనివాసరావు,లక్ష్మి దంపతుల కుమారుడు భరత్ కుమార్, ఝాన్సీ లక్ష్మి దంపతులకు వివాహ మహోత్సవానికి నందికొండ మున్సిపాలిటీ ఒకటో అవార్డు కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**మాడుగులపల్లి అక్టోబర్ 26 (మనం ప్రతినిధి)** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతుబంధును ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను నిరసిస్తూ గురువారం మాడుగుల పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులను రాజులను చేయాలనే దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద రైతుబంధు రూపంలో ఇచ్చే సాయాన్ని ఇవ్వకుండా ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న ప్రేమ ఎలాంటిదో స్పష్టమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి రైతుబంధు, రైతు బీమా, రైతుల పంట రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ కాంగ్రెస్కు ఇవేమీ కనపడకుండా గుడ్డిగా వ్యవహరిస్తూ ప్రభుత్వంపై నిందలు మోపడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మోషన్ అలీ, ఎంపీపీ సలహాదారుడు పోకల రాజు , పిఎసిఎస్ చైర్మన్ రాములు గౌడ్ , సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి , మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి,,నకరేకంటి వెంకన్న, మరియు బిఆర్ఎస్ శ్రేణులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం



**చిట్యాల, అక్టోబర్ 26(మనం న్యూస్ ):** రైతు ను రాజు చేయాలని సంకల్పం తో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చి, పెట్టుబడి సాయంగా రైతు బంధు ప్రవేశపెట్టి, రైతు రుణమాఫీచేసి, రైతు అకాల మరణం చెందితే రైతు భీమాతో ఆ కుటుంబానికి భరోసా కల్పించిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. ఈ రైతు రుణమాఫీ చేయడం జరిగింది. రైతుల కోసం ఇలాంటి గొప్ప పనులు చేస్తున్న ప్రభుత్వం రైతులకు రైతుబందు ఆపాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేయడం జరిగింది. దానికి నిరసనగా ఐటీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు నకిరేకల్ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం చిట్యాల పట్టణంలోని స్థానిక కనకదుర్గమ్మ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను తగలబెట్టడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కొలను వెంకటేశం, మరల్ల రాంరెడ్డి , కొలను సతీష్ , పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కోనేటి కృష్ణ , బెల్లి సత్తయ్య, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, జమానుల శ్రీనివాస్ రెడ్డి, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు, రైతులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 26 (మనం న్యూస్):** మండల కేంద్రంతో పాటు మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ అండాలు, ఎంపీడీవో నిరంజన్ వలి, గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో శిల్ప, మోత్కూరు మార్కెట్ సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ఏపిఎం పకీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్, ఏఈఓ మనిషా, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చూపు కేసీఆర్ వైపు

**- నాలుగు వేల కోట్లతో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా**

**- ప్రభుత్వ వి ప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**- రాజకీయ బ్రోకర్లు కోమటిరెడ్డి బ్రదర్స్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**

**- గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి ప్రజలను చైతన్య పరచాలి**

**- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడి**





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎట్లుండెనో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఎట్లున్నదో ప్రజలు గమనిస్తున్నారని ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని చూడాలని ప్రజలు భావిస్తున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బూడిద బిక్షమయ్య గౌడ్ నాయకత్వంలో గుండాల, బొమ్మలరామారం మండలాల నుండి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, బిజెపి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు సుమారు 2వేల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ మీద ఒక విజన్? ఉన్న వ్యక్తి కెసిఆర్ అని, కెసిఆర్ దూర దృష్టితో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అదే విధంగా ఆలేరు నియోజకవర్గంలోని యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మాణం చేశారని, ముఖ్యమంత్రి, మంత్రులు తమకు సహకరించడం వల్ల నియోజకవర్గంలో నాలుగు వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఇంకొంచెం చేయాల్సి ఉందని ప్రజలు ముచ్చటగా మూడోసారి గెలిపిస్తే ఆలేరును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడవసారి ప్రజలు ఎన్నుకోబోతున్నారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి బ్రదర్స్ రాజకీయ బ్రోకర్లని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు ముఖ్యమంత్రి ఇంతవరకు క్లారిటీ లేదని వాళు ఆరు గ్యారెంటీ పథకాలు బూటకమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ తమకు హామీ ఇవ్వడం జరిగిందని పార్లమెంటు స్థానానికైనా లేదా ఎమ్మెల్సీ కైనా తనను ఎంపిక చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తనను నమ్మి ఉన్నటువంటి తన అభిమానులు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన రెండువేల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. ఈ నాలుగైదు రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున భారీ చేరికలు ఉంటాయని అన్నారు. సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో సబ్బండ వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గత పాలకులు రాష్ట్రాన్ని ఆలేరు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఆలేరు నియోజకవర్గం ఎడారిలా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల విద్యుత్తు ఉచిత కరెంటు రైతు బంధు రైతు భీమా రైతు రుణమాఫీ లాంటి కార్యక్రమాలతో ఎలాంటి పథకాలతో రైతులు ఆర్థికంగా ఎదిగారని అన్నారు. గతంలో ఐదు ఆరు గంటల కరెంటు వ్యవసాయానికి ఇచ్చేవారనిలో వోల్టేజీలతో ఎన్నో మోటర్లు కాలిపోయేవని నేడు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ తో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రిజర్వాయర్లతో తాగు సాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక రాష్ట్రం తెలంగాణని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ బీసీ బందు, దళిత బంధు లాంటి పథకాలను రాష్ట్రంలోనే అమలవుతున్నాయని బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని అన్నారు. గడపకు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకే నీరుగా అందుతున్నాయని అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సైనికుల్లా పనిచేసే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50 వేల ఓట్ల పైచిలుకతో గెలిపించుకోవాలని అన్నారు. పార్టీలో చేరిన వారు గుండాల సర్పంచ్ బబ్బూరి సుధాకర్ గౌడ్, బొమ్మలరామారం బీజేవైఎం మండల అధ్యక్షులు తూముకుంట గణేష్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గుండాల గొల్లపల్లి సురేష్ బిజెపి నాయకులు బండి రాజు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు పడల అంబదాసు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంకి నరసింహ దీరావత్ పాపయ్య నాయక్ దిరావత్ లింగయ్య నాయక్ కొమ్మాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండబోయిన మహేందర్ కందుల అంజయ్య బండి అచ్చ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ జెడ్పిటిసి తోటకూరి అనురాధ ఆరే యాదగిరి గౌడ్, కర్రి వెంకటయ్య పెరిమెల్లి శ్రీధర్ గౌడ్ తాళ్లపల్లి నాగరాజు ఆవుల సాయిలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆత్మగౌరవం కాపాడేందుకు బీఎస్పీ కృషి

**- కోదాడ లో బహుజనుల అణచివేతకు గురవుతున్నారని ఆవేదన.**

**- అక్రమ వ్యాపారాలు,అవినీతి దండాలను ప్రోత్సహించిన ఎంపీ,ఎమ్మెల్యే లు**



**కోదాడ,అక్టోబర్ 26 మనం న్యూస్:** కోదాడ లో బహుజనుల ఆత్మగౌరవం కోసం బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు కొండా భీమయ్య గౌడ్,రాష్ట్ర నాయకుడు పగిడిమర్రి బాబూరావు,జిల్లా ఇంఛార్జి చడపంగు రవి లు కోరారు. గురువారం కోదాడ పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతు కోదాడ నియోజకవర్గం లో బహుజనుల ఓట్ల తో ఇప్పటివరకు అగ్రకులాల నాయకులు పెత్తనం చెలాయించారన్నారు. గత ఎన్నికల్లో బీసీ అభ్యర్థిగా వున్న ఎమ్మెల్యే ని గెలిపిస్తే ఆయన బహుజనుల ను అణగదొక్కారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే లుగా పనిచేసిన ఎమ్మెల్యే బహుజనులను ద్వితీయ శ్రేణి నాయకులుగా కూడా ఎదగనీయకుండా చేశారని అన్నారు. నియోజకవర్గంలో మద్యం సిండికేట్,ఇసుక దందా,క్లబ్బుల సంస్కృతిని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెడితే, దానిని మిగతా ఎమ్మెల్యేలు కొనసాగించడమే కాక మట్టి దందా,గంజాయి దందాలను ఎమ్మెల్యే ప్రోత్సహించాడని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి తో వ్యవహరిస్తూ,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు విలువ లేకుండా చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతి,అక్రమాలు చోటు చేసుకున్నాయని,వాటికి ఎమ్మెల్యే నే కారణమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ప్రజా సేవకుడిగా వుండేందుకు రాజకీయాలలోకి వచ్చినట్లు తెలిపారు. గతంలో ఇతర పార్టీలలో పనిచేసిన తనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. తాను గెలిస్తే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని లైబ్రరీ గా మార్చి నిరుద్యోగులకు ఉపయోగపడేలా చేస్తానని అన్నారు. బహుజనుల,మైనారిటీ ల ఓట్లతో కోదాడ లో బీఎస్పీ జెండా ఎగుర వేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికలలో బీఆర్ఎస్ కు ఓటు వేస్తే దొర కేసీఆర్ కు వేసినట్లేనని,ఈ విషయాన్ని విజ్ఞులైన కోదాడ ఓటర్లు గమనించాలని కోరారు. రానున్న ఎన్నికలలో ఏనుగు గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ మానిఫెస్టో ను విడుదల చేసారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీఎస్పీ నాయకులు కంభంపాటి శ్రావణ్ కుమార్,సాలే చంటి,నాగమణి పాతకోట్ల శ్రీనివాస్,సాలె రామారావు, కంభంపాటి శ్రావణ్ కుమార్,యరసాని కృష్ణ,నియోజకవర్గ కార్యదర్శి,మండల అధ్యక్షులు,మండల ఇన్చార్జ్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాదర్‌రావు**

**- స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వైఖరీ నచ్చకనే పార్టీ మారుతున్నాట్లు ప్రకటన**

**- నేడు ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం**



**నకిరేకల్, అక్టోబర్ 26,(మనం న్యూస్):** ఎన్నికల దగ్గరపడుతున్న కొద్ది నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి.తాజాగా నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.తన రాజీనామా లేఖను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపినట్లు స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ కోసం నేను, నా భర్త గంగాధర్ రావు సేవకుల్లా పని చేశామని తాము స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విధానాలతో, వ్యవహారశైలితో విసిగిపోయామని, గుర్తింపు లేని చోట, ఆత్మాభిమానం చంపుకుని ఉండలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.బిజిఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూన్న మాకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓర్వ లేక పోయారన్నారు. అధికార కార్యక్రమాలకు సైతం ప్రోటోకాల్ పాటించకుండా కక్ష సాధింపు చర్యలు పాల్పడ్డారు.అధికార పార్టీలో ఎంపిపిగా ఉన్నా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి, తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకాభిప్రాయం, సంప్రదింపులు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నార న్నారు. తాము రాజకీయంగా ఎదగడం ఎమ్మెల్యేకు ఇష్టం లేదన్న విషయం అర్థం అవుతోంది కావున అధికార పార్టీలో ఉన్నా అవమానాలే ఎదుర్కొనాల్సి వస్తుంది కాబట్టి ఆత్మ, అభిమానాన్ని చంపుకొని ఆ పార్టీలో కొనసాగలేమని అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నాం.ఇక నుంచి కేవలం ఎమ్మెల్యే ఓటమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

**నేడు డిల్లీలో చేరిక...**

ఇప్పటికే మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీకీ రాజీనామా చేసి విషయం విధితమే. అయితే నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధం రావు దంపతులు కూడా శుక్రవారం ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం. త్వరలో వీరితో పాటు నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు,మరికొంత మంది బీఆర్ఎస్ నాయకులు కూడా కారు దిగనున్నట్లు సమాచారం. ఎంపీపీ దంపతులు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పడంతో వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్‌పై ఈ ప్రభావం చూపిస్తుందని మండలంలో చర్చ సాగుతోంది.

# మోత్కూర్ ఉన్నత పాఠశాలలో ఫర్నీచర్ ధ్వంసం



**మనం మోత్కూరు:** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఫర్నీచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు ధ్వంసం చేశారు. పాఠశాలకు సెలవులు ముగిసి గురువారం పాఠశాల తెరుచుకోవ డంతో పాఠశాలలో తలుపులు, కిటికీలు, తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు పెద్ద పెద్ద బండరాళ్లతో పగులకొట్టి ధ్వంసమై ఉన్నా యి. కరెంట్ లైన్ పీకేశారు. పాఠశాలను అడ్డాగా చేసుకుని కొందరు యువకులు మద్యం, సిగరెట్లు తాగడం లాంటివి చేస్తు న్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పాఠశాల పరిసర ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలోనూ అల్లరిమూకలు ఇదే తరహా ధ్వంసానికి పాల్పడ్డారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులు చదువుతున్నారని, పేద విద్యార్థులే ఎక్కువగా చదువుకుంటున్నారని, దాతల సహకారంతో పాఠశాలలో మౌలిక నదుపాయాలు సమకూర్చుకుంటుండగా అల్లరిమూకలు, ఆకతాయిలు బండరాళ్లతో ధ్వంసం చేయడం దుర్మార్గమని తల్లిదండ్రు లు వాపోతున్నారు. సెలవు రోజుల్లో పాఠశాలను అడ్డాగా చేసుకుని భార్యాభర్తల, భూమి పంచాయతీలు చేస్తున్నారని, పాఠశా లలో ఇలాంటి పంచాయతీలు పెట్టడమేం టని, ఇలాంటి వాటిని నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలను ఆనుకునే పోలీస్ స్టేసన్ ఉన్నా పాఠశాలకు రక్షణ లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. అల్లరి మూకలు, ఆకతాయిలు పాఠశాలను ధ్వంసం చేయడం అన్యాయమని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి పాఠశాలకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా ఈ విషయమై హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి





**అడవిదేవులపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్):** మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కర్‌రావు పిలుపుమేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలోని గురువారం నాడు అడవిదేవులపల్లి మండల కేంద్రం లో స్థానిక బస్టాండ్ ఆవరణలో భారీగా రైతులు, brs పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసినారు . దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులకు తెలంగాణ ప్రభుత్వం 2పంటలకు ఇచ్చే రైతు-బంధు సొమ్ము, ఋణమాఫీ మరియు వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు నిలిపి వేయాలని ఎలక్షన్ కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేసినారు. రైతు ల పట్ల విపక్ష పాత్రను పోషిస్తూ కపట ప్రేమ ను చూపిస్తూ,మరియు తెలంగాణ ప్రజల పట్ల, రైతుల పట్ల దుర్మార్గమైన పాత్ర ను పోషిస్తున్న కాగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తక్షణమే ఫిర్యాదు వెనక్కి తీసుకోని తెలంగాణ రైతులకు, ప్రజలు కు వెంటనే క్షమాపణ చెప్పాలని అడవిదేవులపల్లి మండలం ఎంపీపీ ధానావత్ బాలాజీ నాయక్, జెడ్పిటిసి కుర్ర సేవ్యా నాయక్ ,brs పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల చిన్న రామయ్య. ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను డిమాండ్ చేశారు. ఇకమీద రైతుల పట్ల మీ మొండి వైఖరి నశించకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు త్వరలో తగిన గుణపాఠం చెప్పి పార్టీని బొందా పెడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, మాజీ mpp కూరాకుల మంగమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉప సర్పంచ్ గారలు, brs పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు

**- కాంగ్రెస్ ప్రజల పార్టీ... అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్థా**

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య**






**యాదగిరిగుట్టల, అక్టోబర్ 26 (మనం న్యూస్)** సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉన్నదని ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చేరికలతో జోష్ పెరిగిందని అన్నారు . గురువారం రాజపేట మండలం సింగారం,నమిలే,ఆత్మకూరు మండలం పల్లెపహాడ్,టిరేపక,బొమ్మాలరామరం మండలం పిల్లిగుండ్లతాండ,గుండాల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న బిఅరెస్,బిజెపి పార్టీ ల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని తెలంగాణ ఉద్యమంలో దళితుడిని సీఎం చేస్తానని చెప్పి ప్రజలకు నమ్మబలికి తానే సీఎం అయ్యాడని తన కుటుంబ సభ్యులు ఎవరు రాజకీయాల్లోకి రారని చెప్పి కుటుంబ సభ్యులు అందరూ రాజకీయాల్లో ఉండేట్టు చేశాడని నియంతృత్వ రాజరిక కుటుంబ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఏ హామీ ఇచ్చిన దానిని కొద్ది రోజులలో కె తుంగలో తొక్కడం ముఖ్యమంత్రి కేసీఆర్ కు అలవాటుగా మారిందని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీని తిరస్కరిస్తున్నారని హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలను ఓడించాలని ఆలోచన ప్రజల్లో స్పష్టంగా కనబడుతుందని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి చేరిన నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అలేరు ఎమ్మెల్యే గా బీర్ల ఐలయ్య ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 26 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరేళ్ల గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, రైతుబంధు సమతి జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, యాస రంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, సర్పంచ్ లు నాయిని నర్సింహారెడ్డి, కోలా సత్తయ్య గౌడ్, జిల్లా నాయకులు కాంభోజు భానుప్రకాష్, కోరటికల్ మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, యూత్ మండల ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ఆలేరు నియోజకవర్గ బీఆరెస్వీ సెక్రెటరీ జనరల్ నాతి మల్లికార్జున్ గౌడ్, రాజు, పర్వతాలు, బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**మనం మోత్కూర్:** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన బండారు ఉప్పలయ్య (45) ఈనెల 23న దసరా పండుగ రోజు మద్యం సేవించాడు. మద్యం తాగిన మైకంలో గడ్డి మందు తాగాడు. గడ్డి మందు తాగింది ఎవరూగమనించకపోవడంతో రెండు రోజులుగా వాంతులు చేసుకుంటుండటంతో బుధవారం విషయంతెలియడంతో తల్లిదండ్రులు చికిత్స కోసం అతన్ని 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 26 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం పుల్లాయిగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని చంద్రయ్య తల్లి బత్తిని యాదమ్మ మరణించారు. వారి కుటుంబాన్ని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓదార్పదం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఆత్మకూరు బీసీ సెల్ అధ్యక్షుడు హనుమంతు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి, మాలి శంకర్ రెడ్డి, గానగని శ్రీనివాసులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**చండూరు - అక్టోబర్ 26 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో క్యాంప్ ఆఫీస్ దగ్గర తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోగురువారం సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడి గిరి బాబు, ఉపాధ్యక్షుడు వంగూరి యాదయ్య, వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు, బ్లాకు కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది.

# అభివృద్ధి ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి

- యాదగిరిగుట్ట పట్టణంలో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ప్రచారం
- పార్టీ గెలుపు కోసం గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 (మనం న్యూస్)** అభివృద్ధి ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లిలో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ప్రచారం చేశారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని అభివృద్ధికి ప్రజల సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు. బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తు ప్రచారం కొనసాగిస్తుంది. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో అనేక రకాల సేవకార్యక్రమాలు చేశారని ప్రజలు తనకు ఘన స్వాగతం పలుకుతున్నట్లు బీర్ల అనిత తెలిపింది. ఈ కార్యక్రమంలో ముఖ్యర్ల మల్లేష్,బిట్టు సరోజ హరీష్, గుండ్లపల్లి వాణి , బంధారపు బిక్షపతి,గుండు నరసింహా గుడ్ల నరేష్, గుండ్లపల్లి భరత్, కలకుంట్ల శేఖర్, పెళి మెల్లి వెంకటేష్ గౌడ్, గుండు జ్యోతి, గుండ్లపల్లి కరణ్ బొజ్జసం బొజ్జ సాంబేష్, గుండ్లపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉపేందర్ బోస్





**వలిగొండ, అక్టోబర్ 26 (మనం న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికకు ముందు వలిగొండ మండల కేంద్రంలో దాదాపు 100 వాహనాలతో వందలాదిమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇదే కాన్వాయ్ తో భువనగిరికి తరలివెళ్లి వైయస్సార్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో లాంఛనంగా అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. అదేవిధంగా ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన వలిగొండ మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ వెలువర్తి గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలు గ్రామాల నుండి వందలాది మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సందర్భంగా పబ్బు ఉపేందర్ బోస్ మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉందని ఈసారి భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించుకునేందుకు తన వంతుగా ముందుకు వెళ్తానని ఉపేందర్ బోస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ నూతి రమేష్, ఆరూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు బోళ్ల శ్రీనివాస్, బెలిదె నాగేశ్వర్, బద్దం సంజీవరెడ్డి, పలుసం సతీష్, గరిసె రవి, బత్తిని లింగయ్య, పబ్బు సురేందర్, సహదేవ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పైళ వనిత



**భువనగిరి, అక్టోబర్ 26 (మనం న్యూస్):** భువనగిరి నియోజక వర్గ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భువనగిరి మండల కేంద్రం నమాత్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతికం లక్ష్మీ నారాయణ, ఎంపీటీసీ కమ్మాలపల్లి ఆంజనేయులు, బబ్బూరి రమేష్, ఏళ్ళంలా బాలమల్లేష్, కొండాపురం సుధాకర్, సూర్పంగ వెంకటేశం, మల్లేశం, బత్తిని వెంకటేశం, శామల, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**వేములపల్లి అక్టోబర్ 26( మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారు క్రాస్ రోడ్డు వద్ద అద్దంకి నార్కట్పల్లి రహదారిపై గురువారం చోటుచేసుకుంది.స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద నార్కట్పల్లి అద్దంకి రహదారిపై నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ నుంచి నల్గొండ వైపు వెళుతున్న ఆటో డీ కొట్టిందన్నారు. ఈ సంఘటనలో రాంబాబు తలకు తీవ్ర గాయాలై రోడ్డుపై పడిపోవడంతో గమనించిన స్థానికులు108 వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన రాంబాబు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నల్గొండకు తరలించా లని వైద్యులు సూచించడంతో నల్గొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికితరలించారు.

# ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

## ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మోత్కూర్ మనం:** తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరితేనే ముఖ్యమంత్రి కేసీఆర్ గా ఉంటేనే మన నియోజకవర్గం బాగుపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూర్ మండలం మూషిపట్ల. పనకబండ, రాగిబాయి, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉంటేనే ఆ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని. అర్హత ఉన్న వారికే గృహలక్ష్మి పథకం వస్తుందని అది కూడా దశలవారీగా వస్తుందని అన్నారు ప్రజలు కష్టపడి మూడోసారి ముఖ్యమంత్రి గెలిపించాలని కోరారు కేసీఆర్ లాంటి గొప్ప పరిపాలన చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే మన బ్రతుకులు బాగుపడతాయని మనం సుభిక్షంగా ఉంటామని ఆలోచన చేయాలని కోరారు రైతుబంధు ఆపమని ఉత్తరం పెడతారని కొలువులు వేస్తామని లక్ష 50 వేలు నోటిఫికేషన్ ఇస్తే కోర్టులో కేసు వేసి ఆపుతారని మూడు గంటల చాలు 24 గంటల కరెంటు వద్దని ఉత్తరం పెడతారని ప్రతిపక్షాలు చెప్పే మాటలు విని మోసపోకూడదని మూడోసారి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, నియోజకవర్గంలో ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి శారద సంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, సర్పంచ్లు రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కాంగ్రెస్ వ్యవహారం సరికాదు..!



**- సంక్షేమ పథకాలను ఇవ్వద్దంటే ఎలా..!**

**- సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేయడం క్రూరత్వం..!**

**మిర్యాలగూడ అక్టోబర్ 26 (మనం న్యూస్):** రానున్న రోజుల్లో రైతులకు రైతుబంధు, బీసి స్కీమ్, సంక్షేమ పథకాల పేరిట లబ్ధిదారులకు నగదు బదిలీ చేయవద్దని సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ రెడ్డి ఫిర్యాదు చేయడం తీరును నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నల్లమోతు భాస్కరరావు సమక్షంలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానికంగా దగ్ధం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను అమలు చేయకపోగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన స్కీములకు యధావిధిగా ఇచ్చే డబ్బును ఇవ్వ వద్దని చెప్పడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇలా వ్యవహరించడం క్రూరత్వ మన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రం గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్, రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, కౌన్సిలర్లు సాదినేని శ్రీనివాసరావు, ఎలియాస్, భీమ్లా నాయక్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , పశ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య పట్టణ అధ్యక్షులు పెల్లి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వాలు చేసిన పనులను బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్టను ఎంతో అభివృద్ధి చేశారని అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓట్లు వేయాలని కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ కౌన్సిలర్ కాటంరాజు కౌన్సిలర్ గౌలికర్ అరుణ రాజేష్ తాళ్లపల్లి నాగరాజు ఆవుల మమతా సాయి, పాపట్ల నరహరి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి తొడుగు భాస్కర్ రెడ్డి, ఎల్ల స్వామి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్

**నకిరేకల్, అక్టోబర్ 26,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్, జెడ్పీటీసీ, పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడు తూ... నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించి ఎమ్మెల్యే చిరుమర్తి లింగ య్యపై ప్రోటోకాల్ పాటించడం లేదని, తప్పుడు కేసులు పెడుతున్నారని అసత్య ఆరోపణలను ఖండించారు.ఎంపీపీ గత 3 సంవత్సరాల నుండి పార్టీ కార్యక్రమాలకు,అధికారిక కార్యక్రమాలకు పాల్గొనడం లేదని ఆరోపించారు. ఎంపీపీ కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



లింగయ్యపై ఆరోపణలు చేయడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గట్టు తేజస్వి నిఖిల్



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 (మనం న్యూస్)** తుర్కపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గట్టు తేజస్వి నిఖిల్ ను నియమిస్తున్నట్లు టెస్కాప్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకు డు, విద్యావంతుడు అయిన నిఖిల్ తుర్కపల్లిలో రాజకీయంగా అనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని గట్టు తేజస్వి నిఖిల్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం జరిగిందని అన్నారు. యాదగిరిగుట్టలో కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. గట్టు తేజస్వి నిఖిల్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వేములపల్లి అక్టోబర్ 26(మనం న్యూస్):** మండలం లోని రావులపెంట గ్రామానికి చెందిన పజ్జూరి బిక్షం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి గురువారం పరామర్శి ంచారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మృతిని దహన సంస్కారాల నిమిత్తము బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చందన బోయిన చంద్రయ్య ఆధ్వర్యంలోరూ 5 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ తరి సైదులు, వెంకటేశ్వర్లు, శీలం జగన్, సంజీవ చారి, అశోక్, సైదులు, ధరణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.